క్లుప్తంగా

ఆలయంలో పూజలు



వేములవాడ : పట్టణంలోని మహంకాళి అమ్మవారిని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మి నర్సింహారావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, కృపాల్‌లు ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు.

వైభవంగా దీప్తికుంభం

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో దీప్తికుంభం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆషాఢ మాసంలో లోక కల్యాణార్థం ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

గెరువిచ్చిన వాన

సిరిసిల్ల: జిల్లాలో ముసురు వర్షం ఆదివారం గెరువిచ్చింది. దాదాపు పది రోజుల తర్వాత సూర్యుడు కనిపించాడు. బోయినపల్లి మండలంలో అత్యధికంగా 24.2 మిల్లీమీటర్లు, రుద్రంగిలో 14.6, చందుర్తిలో 24.1, వేములవాడ రూరల్‌లో 17.8, వేములవాడలో 19.4, సిరిసిల్లలో 17.9, కోనరావుపేటలో 17.1, వీర్నపల్లిలో 10.3, ఎల్లారెడ్డిపేటలో 12.1, గంభీరావుపేటలో 9.1, ముస్తాబాద్‌లో 8.8, తంగళ్లపల్లిలో 17.1, ఇల్లంతకుంటలో 13.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

నేడు సినారె జయంతి

వేములవాడరూరల్: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి జయంతిని సోమవారం నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా సొంతగ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ముస్తాబాద్: తనిఖీల్లో పాల్గొన్న పోలీసులు

ముస్తాబాద్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. మైనర్లకు వాహనా లు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగిన వారిపై కేసులు నమోదు చేశారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్‌నగర్ గ్రామాల మధ్య ఎస్సై మారుతి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని సూచించారు.

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లి, ఎల్లారెడ్డిపేటలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం తప్పదన్నారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



బోయినపల్లి: మండలంలోని జగ్గారావుపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేటాయించిన నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను మండల సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, మహంకాళి నగేశ్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువజన శాఖ అధ్యక్షుడు శీలం స్వామి కోరారు. వానాకాలంలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌లాంటి వ్యాధులు ప్రబలకముందే పంచాయతీ అధికారులతోపాటు ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే పలు కాలనీల్లో జ్వర పీడితులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం బ్లీచింగ్ చల్లకుండా, దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదన్నారు.

అన్నీ సమస్యలే

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కరువు
- ఉరుస్తున్న తరగతి గదులు
- కుంటను తలపిస్తున్న మైదానం
- మరుగుదొడ్లు లేక ఇబ్బందిపడుతున్న విద్యార్థులు



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల

వేములవాడ అర్బన్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. వేములవాడ నడిబొడ్డున సుమారు రెండెకరాల విస్తీర్ణంలో 1980 సంవత్సరంలో కళాశాలను ప్రారంభించారు. విశాలమైన మైదానం, చుట్టూ పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది. ఈ కళాశాలకు ఇతర మండలాలు, గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. కానీ కళాశాలలోని సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు.

కళాశాలలో335 మంది విద్యార్థులు

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, వృత్తి విద్యాకోర్సులు పర్యాటక అతిథ్యం, ఆఫీస్ అసిస్టెంట్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 165, రెండో సంవత్సరంలో 170 మంది విద్యార్థులు మొత్తం 335 మంది విద్యార్థులు ఉన్నారు. 14 తరగతి గదులున్నాయి. అందులో 12 తరగతి గదులు వర్షం పడితే స్లాబ్ నుంచి నీరు ఉరుస్తుంది. విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు వేయాలంటే ప్రమాదం జరుగుతుందని విద్యార్థులు భయందోళనకు గురవుతున్నారు. గోడలు కొన్ని పగుళ్లు పట్టాయి. కళాశాల మైదానంలో వర్షపునీరు నిలిచి కుంటను తలపిస్తోంది. దోమలు బెడద ఉందని విద్యార్థులు వాపోతున్నారు.

ఒంటికి, రెంటికి బయటకే

కళాశాలలో విద్యార్థినులకు మాత్రమే మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నాయి. మిగతా విద్యార్థులలు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు పట్టించుకొని కళాశాలలో



మరుగుదొడ్ల పరిస్థితి ఇలా..

మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు. కళాశాలలో కొన్ని తరగతి గదులు శిథిలావస్థలో ఉండగా మరిన్ని వర్షానికి నీరు స్లాబ్



తరగతి గదిలోకి చేరుతున్న వర్షపు నీరు

నుంచి తరగతి గదుల్లో ఉరుస్తున్నాయి. నూతన తరగతి గదులు నిర్మించాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు.

మరుగుదొడ్లు లేవు



కళాశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. కళాశాలకు వచ్చిన తర్వాత అత్యవసర పరిస్థితిలో సులభ్ కాంప్లెక్స్‌లోకి వెళ్లాల్సి వస్తోంది. వెంటనే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి.

– వంగళ సాయి అనురాజ్, విద్యార్థి

నూతన గదులు నిర్మించాలి



కళాశాలలోని తరగతి గదులు వర్షానికి ఉరుస్తున్నాయి. కొన్ని గదులు శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో వర్షం కురిసిన ప్రతిసారి ఇబ్బంది పడుతున్నాం. గదులను తొలగించి నూతనంగా భవనం నిర్మించాలి.

– చరణ్య, విద్యార్థిని

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



వర్షానికి కళాశాలలోని తరగతి గదులు ఉరుస్తున్నాయని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రూ.10 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి టెండర్ పూర్తయింది. పనులు ప్రారంభిస్తాం.

– ప్రమోద్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాల 1998–99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అప్పటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందించేందుకు సహకరిస్తామన్నారు.

అవార్డు అందజేత



అవార్డు స్వీకరిస్తున్న శ్రీధర్

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన అక్షిత కేరళ ఆయుర్వేదం డైరెక్టర్ కల్లేపల్లి శ్రీధర్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది. ఏళ్లుగా శ్రీధర్ పేదల దహన సంస్కారాలకు, చిన్నారుల చదువులకు ఆర్థికసాయం చేయడంతో పాటు కొవిడ్–19 సమయంలో ఎంతోమందికి సాయం అందించారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ హోసూరు, తమిళనాడు వారు శ్రీధర్ నాడీ, వైద్య రంగాల్లో చేస్తున్న కృషిని గుర్తిస్తూ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. ఆదివారం చెన్నై క్లారెస్టా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమి వ్యవస్థాపకుడు డాక్టర్ కే. ఏ. మణికరణ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు జ్ఞానశేఖర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన దేశవేని నడిపి గంగవ్వ, ఎల్లల సర్సారెడ్డి, నేవూరి ఆంజనేయులు, సుకినికాంత చెంద్రమౌళి, సుడిగెపు మల్లయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను కుటుంబాలను, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పండుగు మాధవి, ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారిపడ్డ మర్రిపెల్లి తిరుపతి గౌడ్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ పరామర్శించారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డీసీసీ కార్యదర్శి తర్రె లింగం, చెలుకల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన మర్రిపెల్లి తిరుపతి తాటిచెట్టుపై నుంచి పడగా గాయాలయ్యాయి. రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు వెళ్లగా మోకుజారి కింద పడ్డాడు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తిరుపతి గౌడ్‌ను పరామర్శించారు.

మొక్కల పెంపకంపై దృష్టిసారించాలి

ముస్తాబాద్: మండలంలో వన మహోత్సవం నిర్వహించి మొక్కల పెంపకంపై దృష్టిసారించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్ కోరారు. గత ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటి గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో ఇప్పటివరకు ఒక్క మొక్కనూ నాటలేదన్నారు.

వేములవాడ టౌన్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా అక్రమ్

వేములవాడ: వేములవాడ టౌన్ ముస్లిం కమిటీని పోలింగ్ పట్టణంలోని షాదీఖానాలో పోలీసు భద్రత మధ్య నిర్వహించారు. అధ్యక్షుడిగా మహమ్మద్ అక్రమ్, ప్రధాన కార్యదర్శిగా షాహిద్ ఎన్నికయ్యారు. క్యాషియర్‌గా ముషాహిద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 929 మంది ఓటర్లు ఉండగా, 783 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీపడగా మహమ్మద్ అక్రమ్‌కు 465, సయ్యద్ రసూల్‌కు 200, శేఖ్ యూసుఫ్‌కు 103 ఓట్లు వచ్చాయి. 15 ఓట్లు చెల్లలేదు. ప్రధాన కార్యదర్శికి ముగ్గురు పోటీ పడ్డారు. ఎండీ షాహిద్‌కు 355, ఎస్‌కే ఇర్ఫాన్‌కు 260, ఎండీ వలికి 149 ఓట్లు వచ్చాయి. 19ఓట్లు చెల్లకుండా పోయాయని ఎన్నికల అధికారులు సయ్యద్ సాబీర్, సయ్యద్ బాబా, ఎండీ రఫీక్, శకీల్, అజ్మత్, అతాహుర్రెహిమాన్, శబ్బీర్ తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులు మాట్లాడుతూ ముస్లింల



ఎన్నికల్లో విజయం సాధించిన మహ్మద్ అక్రమ్, షాహిద్, ముషాహిద్

సమస్యల పరిష్కారం కోసం అన్ని మజీద్‌ల అధ్యక్షులు, పట్టణ పెద్దల సలహాలు, సూచనలతో కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన అభ్యర్థులను ఘనంగా సన్మానించారు.

ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి కోరారు. ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మహేందర్‌రెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీటీడీ నుంచి రూ.1.80 కోట్లు మంజూరు చేయించారని, నిధులు వచ్చేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖతో మాట్లాడి త్వరగా టెండర్ నిర్వహించే విధంగా తగు అనుమతులు ఇప్పించాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ



కేకే మహేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

గౌరవ సలహాదారు నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

విజయవంతం చేయాలి

కోనరావుపేట: గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్ట్ విప్లవకారుల సమైఖ్యతాకేంద్రం (యూసీసీఆర్ఐ)(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి జి. వెంకటాద్రి కోరారు. మండలంలోని మరిమడ్లలో వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 31న కరీంనగర్‌లో పెద్ద ఎత్తున సమావేశం జరుగుతుందని, అమరవీరులు దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, తరిమెల నాగిరెడ్డి తదితరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు తాటిపాముల శ్రీనివాస్, కుమ్మరి దిలీప్‌కుమార్, జింక రాజేందర్, సుధాకర్, తిక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొదురుపాక రౌండ్ బోర్డు సుందరీకరణ చేయాలి

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక చౌరస్తాలోని రౌండ్‌బోర్డు పరిసరాలను సుందరీకరణ చేయాలని మండల సీపీఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం రద్దీతో ఉండే రౌండ్ బోర్డు పరిసరాలను సుందరీకరణ చేయడానికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కొదురుపాక రౌండ్ బోర్డు సుందరీకరణకు తగిన చర్యలు తీసుకోవాలని శ్రీధర్ కోరారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తిరుపతి యాదవ్

వీర్నపల్లి: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొంగు తిరుపతి యాదవ్ ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరిలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య, సీనియర్ నాయకులు రాములు, లెంకల లక్ష్మణ్, గజల్ లాల్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి యాదవ్‌కు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట: బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు

ఘనంగా బోనాలు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మహిళలు బద్దిపోచమ్మకు బోనం మొక్కులు చెల్లించుకున్నారు. డప్పులచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనం మొక్కులు చెల్లించుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చందనం రఘుపతి, సభ్యులు దేవనాచారి, రవీందర్, దేవేందర్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. అనంరతరం బోనం మొక్కులు చెల్లించారు.

సిరిసిల్లటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో మైసమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని పురాతన గడీల మైసమ్మ ఆలయంలో విమల్ థియేటర్ వ్యాపారులు, స్థానికులు బోనాలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించారు. సిరిసిల్ల బిల్డింగ్ పేయింటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ పూజలు నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు సంకినేని శేఖర్, ప్రధాన కార్యదర్శి జింక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో పలు కులసంఘాల ఆధ్వర్యంలో మహంకాళి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. గ్రామపెద్దలు, కుల సంఘాల నాయకులు, మహిళలు ఈ బోనాల పండుగలో పాల్గొన్నారు. డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్తులు ఆదివారం బోనం మొక్కులు చెల్లించుకున్నారు. పందిర్ల లింగంగౌడ్ ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పూజారి నవీన్‌చారి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, గిరిధర్‌రెడ్డి, బాబు, బండారి బాల్‌రెడ్డి, రాంరెడ్డి, రాజేందర్, నంది కిషన్, రాములు, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడఅర్బన్: చీర్లవంచలో..



ఎల్లారెడ్డిపేట: ఎల్లమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న నాయకులు

పేదలకు వరం సీఎం సహాయనిధి



కోనరావుపేట: బావుసాయిపేటలో చెక్కు అందజేస్తున్న నాయకులు



చందుర్తి: జోగాపూర్‌లో..

కోనరావుపేట: గ్రామాల్లోని నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంగా మారుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా అన్నారు. మండలంలోని బావుసాయిపేటకు చెందిన గెంటె అశోక్‌కు రూ.19,500 చెక్కును పంపిణీ చేశారు.చెక్కుల మంజూరుకు కృషిచేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బైరగోని నందు, ఎక్కల్‌దేవి శ్రీనివాస్, శ్రీనివాస్, సయ్యద్ ఖరీం, దినాకర్, ముత్తయ్య, పుట్టయ్య పాల్గొన్నారు.

చందుర్తి: మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన ఏడుగురికి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.2.37లక్షల విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్‌ల ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, నాయకులు ఎండి సలీం, అమరబండ ప్రసాద్, వరికెల ముకుందం, వేముల శ్రీనివాస్, నామాల నర్సయ్య, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, వెల్పుల దేవస్వామి, లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి, రాచర్ల తిమ్మాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ తడుకల దేవరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయన్నారు. నాయకులు అందే సుభాశ్, గట్ల అనిల్, నర్సాగౌడ్, రాములు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రూ.లక్షలోపు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ సీఎం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు చెప్యాల రాజు, గంగారాం, నాగరాజు, వడ్డేపల్లి మధు, నల్ల మధు, ధీటి దేవయ్య, దాదె సత్తయ్య, పుంగంగౌడ్, లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

కార్యవర్గం ఎన్నిక

వేములవాడ: తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు చొప్పకట్ల కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో వేములవాడలోని శంకర్ మఠంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చొప్పకట్ల కార్తీక్‌శర్మ, ఉపాధ్యక్షులు శ్రీరాంభట్ల సంతోష్‌శర్మ, కేశన్నగారి రాజేశ్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా బుడంగారి మహేశ్‌శర్మ, సంయుక్త కార్యదర్శులుగా అష్టకాల సందీప్‌శర్మ, మారేపల్లి సందీప్‌శర్మ, కోశాధికారిగా చర్లపల్లి సీతారాములుశర్మ, కార్యవర్గ సభ్యులుగా బుగ్గ శ్రీనివాస్‌శర్మ, చొప్పకట్ల శ్రీకాంత్‌శర్మ, భాయి సుమన్, టి. ఫణిశర్మ, పారువెళ్ళ ఫణిశర్మ, మధు హరీశ్‌శర్మ సభ్యుల సమ్మతితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కార్తీక్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ దాదాపు 50 మంది సభ్యులు ఉన్నారని, సంఘబలోపేతానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పురాణం రాము, రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గర్శకుర్తి రవీందర్, రఘు, భాస్వంత్, సాయి, శ్రీనివాస్, బూరుగడ్డ నందు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వీహెచ్‌పీ నాయకులు మధు రాధకిషన్ అభినందించారు.



సమావేశమైన బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం